

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 16 జులై 2025




## విద్య పేరుతో దోపిడీ?




- విద్యా సామగ్రి పేరిట అదనపు వసూళ్లు
- ఫీజుల నియంత్రణపై దృష్టి కరవు
- విద్యాహక్కు చట్టం అమలుపై దృష్టి సారించని విద్యాశాఖ
- వేసిందే బిల్లు... కట్టల్సిందే సొమ్ము..
- నీతి న్యాయం లేని విద్యావ్యవస్థ..?

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తాము పడిన కష్టాలు తమ పిల్లలు పడకూడదని,మంచి స్థాయికి రావాలని ఉన్నత చదువులు చదవాలని తల్లిదండ్రులు ఆశపడుతుంటారు. కన్నబిడ్డలను ఉన్నత చదువులు చదివేందుకు ఆరాటపడుతుంటారు కాని కొంతమంది తమ స్థాయికి మించి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. తల్లిదండ్రుల ఆరాటాన్ని ఆసరా చేసుకుని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో, విద్యాసామగ్రి పేరిట అందినకాడికి దోచుకుంటున్నారు. ఫీజుల కంటే ఇతర విద్యా సామగ్రి కొనుగోలు చేయాలంటే తలకు మించిన భారమవుతుంది. చదువుకునే రోజుల నుంచి చదువు"కొనే" పరిస్థితి నెలకొంది. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి.

వివరాలు 5లో..

## అలిపిరి పాదాల మండపంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

8లో










## పేదరికాన్ని రూపుమాపేందుకే పి-4

### 15 నుంచి గ్రామ, వార్డు సభలు
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి 4 విధానాన్ని రూపొందించిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని మంగళవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బంగారు కుటుంబాల తుది జాబితాను తయారు చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు భాగంగా సంబంధిత నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పి ఫోర్ జిల్లా టీం ప్రతినిధి రంజు కుమారి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈ నెల 15 నుంచి

మిగతా 2లో..




## పేదరికాన్ని రూపుమాపేందుకే పి-4

మొదటిపేజీ తరువాయి

జూలై 25వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లాలో65451 ఇప్పటికే బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ - పి ఫోర్ ( పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో జులై 15 నుండి 25 జులై లోపల గ్రామసభలను నిర్వహించి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను పైకి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం కార్యక్రమాలను చేయవలసినదిగా కలెక్టర్ కోరారు. సిపిఓ శ్రీనివాసులు, చిత్తూరు, పూతలపట్టు, గంగాధర్ నెల్లూరు, పలమనేరు, పుంగనూరు, కుప్పం, నగిరి నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

### రైతుల అంగీకారంతోనే కుప్పం గ్రీన్ ఫీల్డ్
## ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణ చేయాలి



**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతిపురం మండల పరిధిలోకి వచ్చే దండి కుప్పం,30 సొన్నేగానిపల్లి, అమ్మవారిపేట, రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతుల బలవంతపు భూసేకరణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని వ్యవసాయ కార్మిక , రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓబులరాజు శాంతిపురం లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.ఈ కూటమి ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని పాటించలేదు,పూర్తిగా ఉల్లంఘించారు అని అన్నారు.ఎనిమిది వారాలు గడువు ఇవ్వాలి. నోటిఫికేషన్ ఇచ్చిన పదిహేను రోజుల్లో ఇవ్వాలని బెదిరింపు ధోరణిలో.ఇష్టపూర్వకంగా ఇచ్చే వారి నుండి భూములు లాక్కోవద్దు. కొత్త నోటిఫికేషన్ ఇచ్చి రైతులు అంగీకరిస్తేనే బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తే కోర్టు ముందు వ్యవసాయ కూలీలకు కూడా 2013 చట్టప్రకారం పరిహారం ఇవ్వాలి.వ్యక్తికి నెలకు ఐదు వేల భృతి, కుటుంబానికి ఐదు లక్షల పరిహారం. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో చట్టాన్ని వంద శాతం అమలు చేయాలి.అంగీకారం తో భూములు తీసుకోవాలి. కోర్టుకు వెళ్లని రైతులకు కూడా ఈ తీర్పు వర్తిస్తుంది. ఎయిర్పోర్ట్ భూముల్లో 3500 మంది కూలీలు ఉన్నారు. రైతులకు ఆ భూములపై ఆధారపడి బతుకుతున్న కూలీలకు అన్యాయం జరిగితే న్యాయం కోసం పోరాటాన్ని కూడా వెనుకాడమని అన్నారు.ఈ కార్యక్రమం లో చక్రపాణి రెడ్డి, ఎస్.కె సుబ్రహ్మణ్యం గౌడ్,జయప్ప గౌడు, జ్ఞానేంద్ర, విజయ్ కుమార్,సోమశేఖర్,నారాయణప్ప, సురేష్ రెడ్డి,రామచంద్ర,విజయ్, ప్రకాశ్ రెడ్డి,పాపన్న పలువురు పాల్గొన్నారు.

## రేపు పాలిసెట్ చివరి దశ కౌన్సిలింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ పాలిసెట్-2025కు సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియకు కౌన్సిలింగ్ చివరి దశ ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కౌన్సిలింగ్ కోఆర్డినేటర్, ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వై.ద్వారకనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించని అభ్యర్థులు 19 లోపు చెల్లించి సర్టిఫికేట్ల వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే లేటరల్ ఎంట్రీ, బ్రిడ్జ్ కోర్సు పూర్తి చేసిన ఐటీఐ అభ్యర్థులు డిప్లొమో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం కొరకు ఈనెల 17వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 19వతేదీ ఉదయం 10గంటలకు కేటీ రోడ్డు లోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రాలతో కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. సీటు సాధించిన అభ్యర్థులు రూ.6వేలు ఫీజు చెల్లించి అడ్మిషన్లు పొందాలని సూచించారు.

## చేనేతకు చంద్రబాబు చేయూత

**- తెలుగుదేశం బీసీ విభాగం**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచిన చేనేత రంగానికి చంద్రబాబు గారి ప్రభుత్వం చేయూత అందించి ఆదుకుంటోందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో అహింసాయుత ఉద్యమానికి నాంది పలికిన చేనేత రంగం యొక్క ఔన్నత్యాన్ని గౌరవించి, సాంప్రదాయిక చేనేత పరిశ్రమకు అండగా నిలుస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి, లోకేష్ బాబు కి, సుధీర్ రెడ్డి కి స్థానిక పద్మశాలి పేట లోని పలువురు నేతన్నలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు,లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 7వ తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నారని,ఈ పథకంలో చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్లూమ్ మగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితం అని తెలిపారు. చేనేత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన మద్దతును అందించి, అండగా నిలవాలనే ఉద్దేశంతో గతంలో టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన థ్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని ఆగష్టు మొదటివారంలో పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న లక్షలాది చేనేత కార్మికులకు బహుళ ప్రయోజనకరంగా ఉండే త్రిఫ్ట్ పథకానికి సంబంధించిన నిధులను జాతీయ చేనేత దినోత్సవం నాడు విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకుడు రామచంద్రయ్య, సయ్యద్ చాంద్ బాషా, జాఫర్, ఈశ్వరయ్య, చలమయ్య, కుమారస్వామి, మునిరాఘవులు, రాజయ్య, రమణయ్య, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పెళ్లకూరు మండలంలోని తల్వాయిపాడు,చిల్లకూరు అంగన్వాడీ కేంద్రాలను స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయ్ ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వారు అంగన్వాడీ కేంద్రంలోని ఫుడ్ స్టాక్,హాజరు పట్టి రిజిస్టర్లను వారు తనిఖీ చేశారు.చిన్నారుల బరువు,ఎత్తుల రికార్డు, బుక్ బాలన్స్ ప్రకారం ఫిజికల్ బాలన్స్ సరిపోయిందో లేదో పరశీలించారు.ప్రీ స్కూల్ చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు.పిపి -1,పిపి -2 టైమ్ టేబుల్ ప్రకారం రోజు నిర్దేశించిన కార్యక్రమాలు రోజు తప్పనిసరిగా జరగాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఐ.సి.డి. ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఉమామహేశ్వరీ,టీచర్లు,హెల్పర్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నమోదును పెంచాలని, విద్యార్థుల యొక్క ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేస్తూ వారి విద్యా సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో తోడ్పాటు అందించాలని, అలాగే మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పెంచి పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.అదేవిధంగా మునుపటి విద్యా సంవత్సరంలోని పదవ తరగతి ఫలితాలను ప్రధానోపాధ్యాయులతో చర్చించి ,ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి నందు ఉత్తమ ఫలితాలను సాధించుటలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిని ఎస్ .లలిత కుమారి మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా మరియు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.






## ఉపాధి హామీ పనుల పరిశీలన

**- మండలానికి రెండవ విడతగా 130 గోకులం షెడ్లు మంజూరు**

**శాంతిపురం, మేజర్ న్యూస్:** అబకలదొడ్డి గ్రామం దామలచెరువు నందు జరుగుతున్న ఉపాదిహామి పనులను ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ తనిఖీ చేశారు. కొలతల మేరకు పనులు చేసి రోజుకు 300/-రూ,,లు గిట్టుబాటు అయ్యే విధముగా పనులు కల్పించాలని క్షేత్రసాయకులను ఆదేశించారు. వర్షాకాలంలో నీరు నిల్వ వుండుటకు అనుకూలంగా పనులు జరిపించాలని సూచించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశానుసారం మండలమునకు కొత్తగా రెండవ విడత క్రింద 130 గోకులం షెడ్లు మంజూరైనదని, వీటి విలువ సుమారు 3 కోట్ల రూపాయలని, వీటి పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మొదటివిడతలో 126 గోకులం షెడ్లు మంజూరు కాబడి నిర్మాణం పూర్తి అయిన వాటికి ఇప్పటి వరకు 1.10 కోట్ల రూ,,లు చల్లించడం జరిగిందని, ఇంకనూ సుమారు 1.76 కోట్ల రూ,,లు చెల్లించవలసి వున్నదని, ఈ నగదును వెంటనే చెల్లిస్తామని తెలిపారు. పాడిరైతులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో
## దళారీ వ్యవస్థను అరికట్టండి

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి**

**శ్రీ కాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దళారీ వ్యవస్థను అరికట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కంటి ఆలయంలో ఇటీవల కాలంలో దళారీ వ్యవస్థ చాలా ఎక్కువైందన్నారు. సుదూర ప్రాంతాలు నుంచి దర్శనం కోసం వచ్చే భక్తులను దళారులు మోసగిస్తున్నారన్నారు. దైవ దర్శనం పేరుతో దళారీ వ్యవస్థ పెరగడం వలన ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు ఆలయ పవిత్రతను మంట కలుపుతున్నారు దైవ దర్శనం దేవుడు కెరుక దేవాలయంలో ప్రశాంతత కరువవుతుంది దీని వెనకాల ఎవరు హస్తం ఉన్నది పోలీస్ అధికారులు నిగ్గు తేల్చాలి అని తెలిపారు. ఈ దళారీ వ్యవస్థ ద్వారా ఆలయం ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇక ఆలయ ఉద్యోగులు కొందరు దళారీలుగా మారారన్నారు. వీరి కారణంగా సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారులుగా మారిన ఆలయ ఉద్యోగులు అడ్డదారుల్లో భక్తులను తీసకెళ్లి దర్శనం చేయిస్తున్నారన్నారు. ఇక వీరే అంతరాలయ దర్శనం పేరుతో భక్తుల నుంచి డబ్బు వసూలు చేసి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి దళారీ వ్యవస్థను అరికట్టాలని శ్రీకాళహస్తిలో ఉన్నటువంటి దైవదనలో మేధావులు ఈ విషయం పైన చర్చించాల్సిన అవసరం ఉందని కోరుకున్నారు.

## ఇంటి పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యే భానుకు విన్నపం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ లోనే నత్తం కండ్రిగ దళిత వాడలో ఇల్లులు నిర్మించుకొని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యే భాను ప్రకాష్‌కు విన్నవించుకున్న కాలనీవాసులు. నగరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నత్తం కండ్రిగ దళిత వాడాలో ఇల్లులు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి ఇంటి పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేని కలసి విన్నవించారు. ఒకే కుటుంబంలో ఉమ్మడిగా ఉన్న అర్హులైన వారికి ఇంటి స్థలాలు కూడా కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సమస్యలను విన్న తర్వాత ఇంటి పట్టాలి ఇప్పించి అర్హులైన వారికి స్థలాల కేటాయించాలని నా వంతు సహాయం కచ్చితంగా చేసి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య 9 వ వార్డు టిడిపి నాయకులు మహేంద్ర బాబు జయచంద్ర శివ 9వ వార్డు గ్రామ కమిటీ నాయకులు కుప్పన్ మహేంద్ర ముత్తు యేసయ్య రాజు వేలు సురేషు మేరీ అశ్విని రూపీ రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విప్ థామస్ పర్యటన



కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని ఆలత్తూరు పంచాయతీ టీటీడీ కండిగ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. వి.ఎం. థామస్ వస్తున్నారు. ఉదయం 10:30 గంటలకు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది ఆయన సందర్భంగా మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు అందజేయడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు చంగ్రాలా యాదవ్ యాదవ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని తులసమ్మ గుడి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన వినాయకను పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు మంగళవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లింగాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ రుద్ర మూర్తి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయునిగా పనిచేసిన వినాయక సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు షఫీఉల్లా ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయున్ని దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగాపురం సాంఘీక సంక్షేమ అధికారి ఇబ్రహీం, ఉపాధ్యాయులు హరిప్రసాద్, నాగవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు వెంటనే పెంచాలి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచి, వారి సమస్యలు పరిష్కరించే వరకూ తమ పోరాటం ఆగదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నాయుడుపేట మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెబాట చేపట్టారు. నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం ముందు టెంట్ వేసుకుని కూర్చుని సమ్మెలో పాల్గొన్నారు. జీతాలు పెంచే వరకు పోరాటం కొనసాగిస్తామని సమ్మెలో ఉంటామని ఇంజనీరింగ్ కార్మికులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి. చెంగయ్య, మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో ఉన్నారని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులంతా ఐక్యమత్యంతో సమ్మెలో పాల్గొనాలని అన్నారు. జీతాలు పెంచేంతవరకు పోరాటం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు నాగరాజు సీనయ్య కాలేశా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు మృతికి పలువురి నివాళి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని గొడుగు చింత మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు సోమవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందాడు. భాస్కర్ నాయుడు తెలుగుదేశం పార్టీలో కీలక నాయకుడుగా ఉన్నారు. ఆయన మృతి పట్ల మండలంలోని పలువురు టిడిపి నాయకులు, నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ మురళి, సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, కిషన్ చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న వాహనాలపై దూసుకెళ్లిన మినీ లారీ : ఒకరి మృతి



**పుత్తూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పరమేశ్వర మంగళం వద్ద మంగళవారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చెన్నైకి వెళ్తున్న మినీ లారీ, ముందుగా ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో దిగు కనకంపాలెం చెందిన టి. అవనాక్షయ్య (55) అక్కడికక్కడే మృతి చెందారు. దీనితో ఆగకపోయిన లారీ, అతి వేగంగా హొటల్ ముందు నిలిపి ఉంచిన రెండు కార్లను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న రాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపాలైన రాజును చికిత్స నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు బలిగొంటున్న రోడ్డు ప్రమాదాలపై సమాజం, అధికారులు గంభీరంగా స్పందించాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆదర్శప్రాయుడు కామరాజ్ నాడార్ : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** కామరాజ్ నాడార్ 123వ జయంతి వేడుకలు మంగళవారం లీలామహల్ సర్కిల్ లో ఏపి హిందూ నాడార్ వెల్ఫేర్ అసోషియేషన్, ఆంధ్రా, తమిళ సంఘం సంయుక్తంగా కామరాజ్ నాడార్ జయంతి వేడుకలు నిర్వహించాయి. కామరాజ్ నాడార్ చిత్రపటానికి పుష్పాంజిలి ఘటించి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కామరాజ్ నాడార్ అభిమానులకు పంచిపెట్టారు. అలాగే పేదలకు అన్నదానం పంపిణి చేశారు. కామరాజ్ నాడార్ సామాజిక న్యాయం కోసం పాటుపడిన గొప్ప నాయకుడని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన వారందిరకి రిజర్వేషన్లు అమలు చేసిన ముఖ్యమంత్రిగా కామరాజ్ నాడార్ నిలిచారన్నారు. ప్రజలందరికి విద్యను చేర్చాలన్న లక్ష్యంతో 1957లోనే ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని కామరాజ్ నాడార్ ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. పదవి సేవకే తప్ప సొంతానికి కాదని నిరూపించిన ఆదర్శప్రాయుడు కామరాజ్ నాడార్ అని ఆయన చెప్పారు. ప్రస్తుత తరంలో కామరాజ్ నాడార్ లాంటి నాయకులు అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కామరాజ్ నాడార్ గొప్ప రాజనీతిజ్ఞుడని బిజేపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి కొనియాడారు. గత ఎన్నికల్లో నాడర్ సామాజికవర్గం ఎన్డీఏ కూటమికి అండగా నిలిచిందని ఆయన చెప్పారు. నాడార్ ల సమస్యలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన తెలిపారు. కాగా నాడార్ లను ఏపిలో బీసీల్లో చేర్చాలని ఏపి హిందూ నాడార్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ నాడార్ కోరారు. ఉమ్మడి ఏపి మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో నాడార్ లు బిసిలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపి హిందూ నాడార్ వెల్ఫేర్ అసోషియేషన్ నాయకులు రామ్ కుమార్, వీర కిరణ్, డిపి ఆనంద్, ఏకే అరుణ్ కుమార్, కార్పోరేటర్ దూది కుమారి, ఎన్డీఏ నాయకులు రాజా రెడ్డి, వరప్రసాద్, గుండాల గోపినాథ్ రెడ్డి, తిరుత్తుణి వేణుగోపాల్, బత్తిన మధుబాబు, ఆళ్వార్ మురళీ, ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచ్చారి, వెంకట్ రాయల్, పగడాలమురళీ, మధులత, శిరీషా తదితరలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30 వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎమ్మెల్యే బొద్దుల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసు కుని పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ప్రజలందరూ ఏ సమస్యలున్న మా దృష్టికి తీసుకొస్తే మేము ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పులు ఊబిలో కూరుకు పోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, వార్డ్ ఇంచార్జ్ దేవి మోహన్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కాసరం రమేష్, సిద్దుల య్య, దొరబాబు, భాస్కర్ గౌడ్, ఆర్ముగం, రాకేష్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.






## సహకార సంఘాలకు చైర్‌పర్సన్‌ల నియామకం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చైర్‌పర్సన్‌లను నియమించారు. తిప్పగుంటపాళెం సహకార సంఘం ఛైర్పర్సన్‌గా దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, బూధనం ఛైర్‌పర్సన్‌గా ప్రవీణఖుమార్‌రెడ్డిలను నియమించారు. వీరి నియామకం పట్ల పార్టీ శ్రేణులు అభినందనలు తెలియ చేస్తున్నారు. తమను సహకార సంఘాలకు చైర్‌పర్సన్‌లుగా ఎంపిక చేసేందుకు సహకరించిన శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్, పెంచలకోన దేవస్థానం మాజి ఛైర్మెన్ తానంకి నానాజిలకు రాశేఖర్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పీర్ల ఊరేగింపు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** చౌడేపల్లిలో పీర్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బజారులో గల పీర్ల మఠం నుంచి ముస్లిం సోదరులు బజార్ వీధి, గాంధీ వీధి, మోటార్ వీధి బస్టాండ్లలో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఇంటింటి వద్ద పూజలు నిర్వహించి హిందూ, ముస్లింలు అన్నదమ్ముల కలిసిమెలిసి పీర్ల పండుగను జరుపుకోవడం జరుగుతుంది. ఇల్లిల్లూ తిరిగి ధూపాన్నివేస్తూ అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.



## యువతిపై అడవి పంది దాడి.. గాయలు

### - ఆసుపత్రిలో చేర్పించిన అటవీశాఖాధికారులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన కుప్పం మండలం మిట్టపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. పశువులకు గడ్డి కోయడా నికి పొలంకు వెళ్ళిన దండపాణి కుమార్తెపై అడవి పంది దాడి చేసి గాయం చేసిన ఘటన మిట్టపల్లి లో చోటుచేసుకోంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మిట్ట పల్లి గ్రామానికి చెందిన దండపా ణి కుమార్తె పశువులకు మేత కోయడానికి పొలంకు వెళ్ళిన తన కుమార్తెపై అడవిపంది దాడి చేసి గాయపరిచిందని తెలిపారు. కేకులు వేయడంతో అటుగావెళ్తున్న స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించి గాయాలు అయిన యువతిని హుటాహుటినా ఆసుపత్రికి తరలించారు. కాలికి బలమైన గాయం కావటంతో చికిత్స చేపించారు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే అటవీశాఖ అధికారు లకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు గాయాలపాలైన బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పి, ఆసుపత్రికి అయ్యే ఖర్చులు అధికారులే భరిస్తారని అటవీశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయశంకర్, డిఆర్ఓ సమీర్ బాషా సిబ్బంది మధునాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం : కడ పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్




**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణం లో యువతకు పారిశ్రామిక ఆవకాశాలపై అవగాహన కల్పించేందుకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూషిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మంగళవారం కడ కార్యాల యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కడ పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ , కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఐఏఎస్,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి. ఎస్. మునిరత్నంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం ప్రారంభించడానికి అవసరమైన దశలు, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, రుణాల లభ్యత,మార్కెట్ డిమాండ్, డిజిటల్ మార్కెటింగ్ వంటివి అంశాల పై యువ పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఎలా వ్యాపారం ప్రారంభించాలి? ఏవిధంగా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు పొందాలి? అనే అంశాలపై ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. సురేష్ బాబు,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, డాక్టర్ వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతులకు పంటల బీమా పథకంపై అవగాహన కల్పించాలి

### పంటల భీమ పథకం గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఖరీఫ్-2025-26 సంవత్సరమునకు గాను రైతులు స్వచ్ఛందంగా పంటల బీమా కొరకు నమోదు చేసుకోవచ్చునని, రైతులందరికీ అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులతో పంటల బీమా పథకంపై డిఎల్ఎంసి కమిటీ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రైతు ఈ పంటల భీమ పథకాలను సద్వినియోగం చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025కు గాను, రెండు పంట భీమా పథకాలు అమలులో ఉన్నాయని వాటిని గూర్చి వివరిస్తూ ప్రధానమంత్రి ఫషల్ భీమా యోజన దిగుబడి ఆధారంగా తిరుపతి జిల్లాలో ఈ పథకం క్రింద రెండు పంటలు ఖరీఫ్ కాలానికి నోటిఫై చేయబడినవి. వరి, సజ్జ పంటలు అని తెలియజేసారు. వరి పంటకు గ్రామాన్ని భీమా యూనిట్‌గా సజ్జ పంటకు



జిల్లాను బీమా యూనిట్‌గా పరిగణిస్తామన్నారు. తిరుపతి జిల్లాలో ఫ్యూచర్ జెనెరలి అనే కంపెనీ అమలు చేయు ఏజెన్సీగా ఉండునన్నారు. వరి పంటకు-సమ్ ఇన్సూరెడ్ రూ.105000. ఒక హెక్టారుకు. రైతు కట్టవలసిన ప్రీమియం సొమ్ము రూ.420 హెక్టారుకు లేదా రూ.168 ఒక ఎకరానికి సజ్జ పంటకు- సమ్ ఇన్సూరెడ్ : రూ.40 వేలు ఒక హెక్టారుకు, ప్రీమియం సొమ్ము రూ.160 హెక్టారుకు లేదా రూ.64 ఒక ఎకరానికి. రైతులు ప్రీమియం చెలించవలసిన వరిపంటకు 15-08-2025, సజ్జ పంటకు 31-07-2025 చివరి తేదీలన్నారు.

**పునర్నిర్మించిన వాతావరణ పంటల బీమా పథకం**

తిరుపతి జిల్లాలో ఈ పథకం కింద వేరుశనగ నిమ్మ పంటలు నోటిఫై చేయడం జరిగిందని, మండలాన్ని ఇన్సూరెన్స్ యూనిట్‌గా నిర్ణయించారన్నారు. వేరుశనగ పంటకు-సమ్ ఇన్సూరెడ్: రూ.70 వేలు ఒక హెక్టారుకు రైతు చెల్లించవలసిన ప్రీమియం సొమ్ము రూ.1400 హెక్టారుకు లేదా రూ.560 ఒక ఎకరానికి. చివరి తేదీ: 15-07-2025. నిమ్మ పంటకు-సమ్ ఇన్సూరెడ్ రూ.125000, ప్రీమియం సొమ్ము- రూ.6250 హెక్టారుకు లేదా రూ.2500 ఒక ఎకరానికి. చివరి తేదీ: 15-07-2025. రైతులు భీమా కొరకు నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ నందు ఖరీఫ్ 2025 నుండి నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. బ్యాంకులో జూన్ 2025 మాసం నుండి పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంక్ సిబ్బంది పంటకు ఇచ్చిన రుణం నుండి ప్రీమియం సొమ్ము భీమా కొరకు జమ చేయుదురని, పంట భీమా వద్దు అనుకున్న రైతులు ఒక అప్లికేషన్‌లో బ్యాంక్ వారికి చివరి తేదీకి వారం ముందే సమర్పించవలెనని, తరువాత బ్యాంక్ వారు ప్రీమియం సొమ్మును అమలుచేయు కంపెనీకి జమ చేస్తారన్నారు. పంట రుణం తీసుకోనటువంటి రైతులు, కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా లేదా స్వయంగా పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకోవడానికి ఆధార్ కార్డ్ కాపీ, యజమాని భూమి పత్రాలు, కౌలు రైతులు ఐతే సి.సి.ఆర్.సి. పత్రం, రైతు డిక్లరేషన్ లేదా పంట వేసినట్టు ధ్రువీకరణ పత్రం-రైతు సేవా కేంద్రం నందు, వ్యవసాయ సిబ్బంది జారీ చేయుదురు. ఇ-పంట నమోదు చేసుకొన్న పత్రం. మొబైల్ నెంబర్, రైతు యొక్క సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ మొదటి పేజీ కాపీలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. పైవివరాలు గమనించి, రైతులు త్వరగా పంట భీమా కొరకు గడువు లోపల నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ అధికారులతో కలిసి పంటలభీమ పథకం గోడపత్రికను జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి దశరద రామిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ గుంటూరు రవికుమార్, ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికి తోడ్పాటు చేయండి

### కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికి తోడ్పాటు అయ్యేలా వారి రుణాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో డిఆర్ డిఎ ద్వారా అమలవుతున్న పథకాల అమలుపై, మైక్రో ప్లానింగ్ అప్రూవల్ కొరకు డిపిఎంలు, ఏపిఎంలతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికి సంఘాల ద్వారా కొన్ని రుణాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు, బ్యాంకర్లు పనిచేయాలని తెలిపారు. సంఘాల ద్వారా రుణాలు పొందిన వారు తిరిగి చెల్లించేలా క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి రికవరీపై దృష్టి పెట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొంది తిరిగి చెల్లించని వారిపై, సంఘ సభ్యులకు సంబంధించిన నగదును బ్యాంకులలో డిపాజిట్ చేయాలన్నారు. ఈ విషయంలో డిపిఎంలు, ఏపీఎంలు క్షేత్రస్థాయిలో అవగాహన పెంచి సద్వినియోగమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీదేవి, డిపిఎంలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# నేడు కేంద్ర ఆహార పరిశ్రమల శాఖ మంత్రి తిరుపతి జిల్లాకు రాక

### కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్ రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లాకు రానున్నారని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16న కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి సాయంత్రం ఢిల్లీ ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి తిరుపతి ఎయిర్పోర్ట్‌కు చేరుకుంటారని, అనంతరం తాజ్ హోటల్‌కు చేరుకొని రాత్రి బస చేస్తారని తెలిపారు. 17వ తేదీ ఉదయం 4.30 గంటల సమయం నందు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం తిరిగి 7.45 గంటలకు తిరుపతిలోని తాజ్ హోటల్ చేరుకొని ఉదయం 11.10 నుండి 12.30 గంటల వరకు ఐఐటీ, తిరుపతి నందు జరుగు ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమానంతరం మధ్యాహ్నం 2.05 గంటలకు తిరుపతి ఎయిర్పోర్ట్ నుండి తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు.

# వైయస్సార్ పార్టీ నాయకులకు సన్మానం

### మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా బూత్ కమిటీ సెక్రటరీగా మధు మోహన్ రెడ్డి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రెటరీగా ఎం.శివకుమార్‌లను నియమించడం జరిగింది. మంగళవారం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేశ్వర్ల నాయుడు, మునిరాజా, అంకయ్య, రంగయ్య, శేఖర్‌రెడ్డి, నారాయణ, రామ్ మూర్తి పాల్గొన్నారు.

# మురగనాయక్‌కు ఘన సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రభుత్వ వాహనాల డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సభ్యులుగా వ్యవహరిస్తున్న ఎస్వీయుకు చెందిన డ్రైవర్ ఎస్.మురుగనాయక్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారం వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు ఎస్ మురుగనాయక్‌ను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం, డ్రైవర్లు గంధం బాబు, వల్లీబాయ్, శంకర్ రెడ్డి, మునీశ్వరయ్య గౌడ్, మురళి, చంద్రమౌళి, గుణయాదవ్ పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో ఘనంగా ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకట్వేర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం మంగళవారం మధ్యాహ్నం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిర్వహించారు. స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్, రుయా హాస్పిటల్ ప్రొఫెసర్ విభాగాధిపతి ప్లాస్టిక్ సర్జరీ విభాగం డా.రవీంద్ర రెడ్డి, స్విమ్స్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా.ఎం ప్రవీణ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా.నాగరాజ్, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డా. శ్రీహరి, ఫిజియాలజి విభాగాధిపతి డా. శరణ్ బి సింగ్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి డా.నరేంద్ర సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 15వ తేదీన ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవాన్ని జరుపుకుంటామని, ప్లాస్టిక్ పునర్నిర్మాణ శస్త్రచికిత్స రంగంలో సాధించిన విజయాలను, వైద్యులు చేసిన కృషిని ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ సర్జన్లు ఈ రంగంలో పనిచేసే ఇతర వైద్యనిపుణులు ప్లాస్టిక్ సర్జరీ డేను ఘనంగా జరుపుకుంటారని తెలియజేశారు. రుయా ప్రొఫెసర్ విభాగాధిపతి ప్లాస్టిక్ సర్జరీ విభాగం, డా.రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ వలన కలిగే ప్రయోజనాలు, శస్త్ర చికిత్సల వల్ల కలిగే మార్పులు, రోగుల జీవితాల్లో వచ్చే మార్పుల గురించి అవగాహన కల్పిస్తారని, ప్లాస్టిక్ సర్జరీ అనే కేవలం అందాన్ని మెరుగుపరచడమే కాకుండా, ప్రమాదాలు, గాయాలు లేదా పుట్టుకతో వచ్చే లోపాల వల్ల ప్రభావితమైన వ్యక్తులకు వారి అందాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుందని తెలియజేశారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా.ప్రవీణ్ సౌందర్యానికి మించి ప్లాస్టిక్ సర్జరీ యొక్క పరివర్తన శక్తి అనే అంశంపై వివరిస్తూ ప్లాస్టిక్ సర్జరీ చికిత్స విధానాన్ని రెండు రకాలుగా అభివర్ణించవచ్చుని. దీనిలో పునర్మిర్మాణ శస్త్రచికిత్స అనేది దెబ్బతిన్న ప్రాంతాన్ని సాధారణ రూపం దాని దగ్గరగా తీసుకరావడానికి ఉపయోగపడుతుందని, రెండవది కాస్మోటిక్ సర్జరీ అనేది ఒక వ్యక్తి రూపాన్ని మెరుగుపరచడానికి లేదా మార్చడానికి చేసే చికిత్స అని తెలియజేశారు. బర్డ్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్. ఝాన్సీ, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ విజయ,టి.టి.సి.హెచ్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డా సురేఖ,మారుతి హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రామరాజు అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రాజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జరీ విభాగపు వైద్యులు, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్, అల్లైడ్ హెల్త్ సైన్స్ కళాశాల విద్యార్థినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకసాగర్‌ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వినాయకసాగర్‌లో మూడు కోట్ల





ముప్పయ్ లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్యాలు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. 2021లో స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణంతో పాటు 17.95 లక్షలతో టాయిలెట్స్‌ను నిర్మించగా అవి మంగళవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. అలాగే వాకర్స్ కోసం ఆప్కాస్ సంస్థ రెండు వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంటను ప్రారంభించారు. వినాయక సాగర్‌ను సర్వాంగసుందరంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టలను ఒక్కొక్కటిగా ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తోందని ఆయన చెప్పారు. వందలాది మంది వాకర్స్ వినాయక సాగర్‌లో వాకింగ్ వస్తుండటంతో వారికి టాయిలెట్స్ లేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడ్డారని నేటితో ఆ సమస్య పరిష్కారమైందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డీలు కార్పోరేషన్‌ను అప్పుల కుప్పగా మార్చారని ఆయన ఆరోపించారు. కార్పోరేషన్‌పై నూటయాభై కోట్ల అప్పు తండ్రికొడుకులు రుద్దిపోతే సగం మొత్తం ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. తిరుపతిన అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్‌లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. కాగా వినాయకసాగర్‌లో అధునాతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ తిరుపతివాసులకు అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. చిల్డ్రన్, అడల్ట్ పూల్ ఏరియాలు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. 25కి 21మీటర్ల పొడవు, ఆరు అడుగుల లోతు నుంచి 15 అడుగుల లోతుతో అధునాతన ఫిల్టరేషన్‌తో స్విమ్మింగ్ పూల్ నిర్మించినట్లు ఆయన తెలిపారు. 20 రోజుల్లో స్విమ్మింగ్ పూల్ నిర్వహణ టెండర్ పిలవడంతో పాటు ప్రొఫెసనల్ కోచ్‌ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. వినాయకసాగర్‌లో రోజు రెండు వేల మంది వాకర్స్ వాకింగ్ వస్తారని వారి దాహార్తి తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. మరో ఇరవై రోజుల్లో గ్లో గార్డన్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.






# విద్య పేరుతో నిలువు దోపిడీ..?

(మొదటిపేజీ తరువాయి)

**ఇష్టానుసారంగా యాజమాన్యాలు ఫీజులు వసూళ్లు....** జిల్లాలో 300కి పైగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల లున్నాయి. గత ప్రభుత్వంలో విద్యకు కొంత ప్రాధాన్యమిచ్చి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దారు. అవి నేడు కానరాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల బాటపడు తున్నారు. ఫలితాలు, ర్యాంకులను బేరీజు వేసుకుంటూ సామాన్య, మధ్యతరగతి ప్రజలు సైతం తమ పిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు మొగ్గుచూపుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకుని ప్రైవేటు విద్యాసంస్థల యాజ మాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. తమ పాఠశాలకు అత్యధిక మార్కులు వచ్చాయి, మా స్కూల్లో చేర్పిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుం టుందంటూ క్యాంపెయిన్ చేసి తల్లిదండ్రులను తమ వైపు తిప్పుకుంటున్నారు. కనీసం ఆట స్థలం కూడా లేకుండా ఇరుకు గదుల్లో, బహుళ భవనాల్లో పాఠశాలలను నిర్వహిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. తల్లిదండ్రుల కమిటీలు కాగితాలకే పరిమితమయ్యాయి. వారు నిర్ణయించిన ఫీజులే చెల్లించాలని, వేరే వారి కంటే తామే తక్కువ తీసుకుంటున్నామని బురిడీ కొట్టిస్తున్నారు.

**విద్యాహక్కు చట్టం అమలయ్యేనా?**

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, ప్రభుత్వ ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులే ఎక్కువగా వసూలు చేస్తున్నారనుకుంటే విద్యాసామగ్రి పేరిట కూడా మరో దోపిడీ జరుగుతుంది. నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలులను కూడా టమావద్దనే తీసుకోవాలని సూచిస్తున్నారు. పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయించవద్దని విద్యాశాఖ అధి కారులు సూచిస్తున్న అవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పాఠశాలలో 25 శాతం ఉచిత విద్యనందించాలి. ఒకటో తరగతిలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తే పదో తరగతి వరకు వెసులుబాటు ఉంటుంది.. ఒకటో తరగతిలో అడ్మిషన్లు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ఆన్లైన్లో లాటరీ విధానంలో విద్యార్థులకు పలుపాఠశాలల్లో ప్రవేశాలు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ విధానం రెండు స్టేజిలలో జరిగింది. జిల్లాలో మొదటి కొన్ని దరఖాస్తు చేసుకోగా రెండో దఫా మరో కొంతమందిని ఇక్కడ ప్రభుత్వం కొంత మేరకు మాత్రమే ఫీజు చెల్లిస్తుంది. పూర్తిగా చెల్లించకపోవడంతో మిగిలిన డబ్బులు తల్లిదండ్రులు చెల్లించాల్సి ఉంటుంది, పుస్తకాలు , యూనిఫాం, బెల్టు, టై, చివరకు పుస్తకాలు వేసే అట్టలు వంటి స్టేషనరీలను విద్యార్థుల తరగతిని బట్టి రూ.4 వేల నుంచి రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఒకటో తరగతికి అవసరమయ్యే విద్యాసామగ్రి రూ.5 వేల వరకు అవుతుంది. మేము ఇచ్చే సామగ్రి బయట దొరకదని, మా వద్దనే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. బయట కొనుగోలు చేస్తానంటే ఒప్పుకోని పరిస్థితి. దీంతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. అలానే బస్సు, పుస్త కాలు, యూనిఫాం, టై, బెల్టు, అదనపు తరగతులకు ప్రత్యేక ఫీజులంటూ బాదుడు షరా మామూలే. పలుకుబడి గట్టిగా ఉండి సిఫార్సులు ఉంటే అడ్మిషన్లు అవుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆర్టీఈ ప్రకారం అడ్మిషన్లు అనగానే యాజమాన్యాలు ఒకింత అసం తృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ఆర్టీఈ ద్వారా కొన్నేళ్లుగా ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతున్నా వాటి వివరాలను మాత్రం గోప్యంగా ఉంచుతుంది. అడ్మిషన్ల సమయంలో హడావిడి చేసే విద్యాశాఖ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత జిల్లాల వారీగా ఏయే పాఠశాలలో ఎన్ని ప్రవేశాలు కల్పించారనే వివరాలను మాత్రం వెల్లడించడంలేదు. విద్యాశాఖ అధికారులు కూడా ఆర్టీఈ సక్రమంగా అమలవుతుందా అనేది పరిశీలన చేయడం ఎంతైనా అవసరం మరీ.

# టౌన్‌ప్లానింగ్ శానిటేషన్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు ఉదయం సమయంలో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌హాలు నుండి జిల్లాలో వివిధ మున్సిపాలిటీల ఆదాయ వయ్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ మున్సిపాలిటీలలో టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా పనిచేసే విధంగా మీరు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ మున్సిపాలిటీలలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందజేయాల్సిన బాధ్యత మీ పైన ఉన్నదని తెలిపారు. నిధులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. మున్సిపాలిటీని ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా మీరు కృషి చేయాలని తెలిపారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రంగా నిర్వహించాలని తెలిపారు. పుంగనూరు, పలమనేరు, మున్సిపాలిటీ లలో ఉన్న ఏరియా ఆసుపత్రులను కమిషనర్లు తనిఖీ చేయాలన్నారు. ప్రతిరోజు శానిటేషన్‌పై మీరు ఎలా అమలు చేస్తున్నారు. ఫోటోలు రూపంలో నాకు అందజేయాలన్నారు. త్వరలో విస్తారంగా జిల్లాలో వర్షాలు కురుస్తాయని అప్పుడు త్రాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజీ జరగకుండా చూడాలని, అలాగే పది రోజులకు ఒక సారి ఓవర్‌హెడ్ ట్యాంకులు క్లోరిన్‌తో శుభ్రం చేయాలన్నారు. డెంగు, మలేరియా, చికెన్‌గున్యా వ్యాధులు ప్రజలు గురుగాకుండా ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు.



# మాతృ మరణాలపై సమీక్షాసమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చాంబర్‌లో మాతృ మరణాలపై మంగళవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణనాయక్ ప్రసంగిస్తూ గర్భిణిస్త్రీ మూడవ నెలలో నమోదు అయినప్పటి నుండి సురక్షిత ప్రసవం జరిగేంత వరకు ప్రాథమికఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారిదే పూర్తి భాద్యతని తెలియచేసారు. గర్భవతులకు ధనుర్వాతం సోకకుండా టీకాలు వేయించడం రక్తహీనత పరీక్షలు చేసి రక్షహీనత లేకుండా మాత్రలు ఇప్పించడం, హైరిస్క్ ఉన్న గర్భిణి స్త్రీలను ప్రారం భంలోనే గుర్తించి వారికి తగిన చికిత్స ఇప్పించడం ఏఎన్‌ఎంలు భాద్యతగా చేయాలని ఆదేశించారు. ఈడీడీకి పదిరోజుల ముందు నుంచి గర్భవతుల పరిస్థితిని ఫోన్ ద్వారా తెలుసుకుని ఆసుపత్రిలో ప్రసవించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తహీనత గల గర్భవతులుంటే వారికి అవసరమైతే ఐరన్ సూక్రోస్ వంటివి డాక్టర్ పర్యవేక్షణలో ఇప్పించాలని హైరిస్క్ గర్భవతుల విషయంలో మరింత జాగ్రత్తగా వారంరోజులు ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఆసుప త్రులలో సాధారణ ప్రసవాల శాతం పెంచాలని అవసర మైతే తప్ప సిజేరియన్ ఆపరేషన్లు చేయరాదని తెలిపారు. యుక్త వయసుకు రాక మునుపే గర్భందాల్చకుండా అవగాహన పెంచాలని ఎక్కడైనా టీనేజ్ ప్రెగ్నెన్సి సంభవిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రసవ కారణాలతో ఏ తల్లి మరణించ కూడదని ఒక వేళ మాతృ మరణం సంభవించి నట్లైతే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ డాక్టర్ శాంతకుమారి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీలా దేవి, డాక్టర్ రాధ అనస్థిషియా హెచ్ ఓడి, డాక్టర్ సంధ్య ఎమ్డి ఎస్ఆర్ నోడల్ ఆఫసర్, డాక్టర్ ప్రసన్న టాగూర్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్, డాక్టర్ లీలాకృష్ణ వైద్యాధికారి పిహెచ్సి చెన్నూర్, మంజుల డీపిహెచ్‌ఎన్‌ఓ, ఖాజావల్లి డిప్యూటి డెమో, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## నెల్లిపూడి సచివాలయం తనిఖీ



**వాకాడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నెల్లిపూడి గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను పరిశీలిస్తూ, విధుల పట్ల ఎటువంటి అలసత్వం లేకుండా ప్రజలతో సత్సంబాంధాలు కలిగి వారి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా ఉండాలని సిబ్బందికి తెలియజేయడం జరిగినది, సచివాలయ సిబ్బంది ఏమైనా అత్యవసర పని నిమిత్తం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే తప్పనిసరిగా అది మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత పంచాయతీ కార్యదర్శి కి వివరణ ఇచ్చి వెళ్లాల్సిందిగా సచివాలయ సిబ్బందికి సూచించడం జరిగినది, కార్యాలయంలో పరిశుభ్రత పాటించాల్సిందిగా వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాల్సిందిగా ఎంపీడీవో సిబ్బందికి తెలియచేయడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్నటువంటి సర్వేలలో ఎటువంటి అవకతవకలు జరక్కుండా సకాలంలో పూర్తిచేసి మండలాన్ని ముందంజలో ఉంచవలసిందిగా కోరడం జరిగింది ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న, మహిళా పోలీస్ అమరావతి పాల్గొన్నారు.

## 17 నుంచి 22 వరకు డైట్‌లో సర్టిఫికెట్లు పరిశీలన



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్య శిక్షణా సంస్థలో డైట్‌లో డి ఈ ఈ సెట్ 2025 పరీక్షల అర్హత సాధించిన వారు ఈనెల 17 నుంచి 22 వరకు సర్టిఫికెట్లు పరిశీలిస్తున్నట్లు డైట్ ప్రధాన ఆచార్యులు, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 నుండి 12 వరకు వెబ్ ఆప్షన్ లో సమర్పించాలి, 13 నుంచి 16 వరకు ఆన్లైన్ ద్వారా అవకాశం, సర్టిఫికెట్లు పరిశీలించిన అనంతరం 25 నుంచి తరగతులు ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు.

## కొత్తపాలెం సొసైటీ చైర్మన్ గా ఉచ్చూరు రవీంద్ర రెడ్డి



**కోట, మేజర్‌న్యూస్ :** మండలంలో జరుగుమల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉచ్చూరు రవీంద్ర రెడ్డి కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా నియమంచబడ్డారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 351 ప్యాక్ లకు చైర్మన్ లను ప్రభుత్వం ఎంపిక చేసింది. అందులో భాగంగా ఉచ్చూరు రవీంద్ర రెడ్డిని కొత్తపాలెం ప్యాక్ చైర్మన్గా నియమించారు. తెలుగుదేశం పార్టీకి విశేషమైన సేవలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఉచ్చూరు రవీంద్ర రెడ్డికి ప్యాక్ చైర్మన్ పదవి రావడం పట్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.





## సొసైటీ అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి

**కోట మేజర్‌న్యూస్ :** మండల తిన్నెలపూడి వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షులుగా కోట మండలం టిడిపి అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి ఎన్నికయ్యారు. సభ్యులుగా వెంకన్నపాలెం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పనబాక కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.

## తాగునీటి బోర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తాగునీటి బోర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. మంగళవారం మండలంలోని మొండి వెంగనపల్లి పంచాయతీలోని చేతిపంపు బోర్లను పరిశీలించారు. చేతి పంపు బోర్ల వద్ద శుభ్రత పాటించాలన్నారు.. అనంతరం మండలంలో జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రేమతో ఆదరించండి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** దివ్యాంగులను ప్రేమతో ఆప్యాయంగా ఆదరించాలని టిడిపి సీనియర్ నాయకుడు వసంత్ కుమార్ అన్నారు మంగళవారం మాజీ జెడ్పిటిసి దేవానందం నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని అక్షయ క్షేత్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన దేవానందం నాయుడు జన్మదినాన్ని దివ్యవ్యాంగులు నడుమ జరుపుకోవడం సంతోష్కరంగా ఉందన్నారు ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో దివ్యాంగులను ఆదరించి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి టిడిపి నాయకులు కొట్టే వేణు రెడ్డి, జగదీష్ నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎస్టీ బాలుర హాస్టల్ ను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పిల్లలు వంటరూములు. స్థానభగదులు రిశీలించారు. పిల్లలకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాలు ఆహార పదార్థాలు వడ్డించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి : కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల ధర్నా

**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్:** పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమినేతలు పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా గడుస్తున్న పెన్షనర్ల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదు అన్నారు. నేటికీ అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొందిన పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పీఎఫ్ ఆర్ డి ఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఇబ్బంది పెట్టేలా తీసుకొచ్చిన వ్యాలిడిటి చట్టాన్ని రద్దు చేయాలన్నారు. పెన్షనర్లందరికీ సమగ్ర ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు పెండింగ్ డిఏలు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వ పే కమిషన్ను రద్దు చేయాలని కోరారు. విమాన, రైల్వేలలో సీనియర్ సిటిజనులకు ఇచ్చే రాయితీని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు మురుగనాదం మురళి ప్రభాకర్ నాయుడు శివకుమార్ దసరద నాయుడుతో పాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.



## నిరాడంబరముగా పులికంటి మోహన రెడ్డి జన్మదిన వేడుకలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, చంద్రగిరి మండల పరిధిలోని తొండవాడ గ్రామ నివాసి, పులికంటి మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం అభిమానులు, కార్యకర్తలతో కలిసి నిరాడంబరముగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడుగా వ్యవహరిస్తూ, పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తూ, పంచాయతీలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రూ. 50 లక్షల విలువ చేసే 192 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**- అక్రమ రవాణాకు అనువుగా రీఫర్లు, పలకలుగా మార్చివేత**

**- నెల్లూరు జిల్లా చేజర్ల వద్ద ఘటన- కారు, మోటూరు సైకిల్ స్వాధీనం**

**- నలుగురు స్మగ్లర్లు అరెస్టు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో అక్రమ రవాణా కు అనుకూలంగా రీఫర్లు, పలకలుగా మార్చిన ఎర్రచందనం, ఇంకా దూలాలు, దుంగలు కలిపి 192 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారు ఉపయోగించిన కారు, మోటూరు సైకిల్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఏల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్, స్థానిక ఎఫ్ బీఓ ఐ జనార్దన్ తో కలసి సోమవారం నుంచి నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున వీరు కలువాయి ఫారెస్ట్ బీటు పరిధి చేరుకోగా, అక్కడ ఒక కారు, ఒక మోటూరు సైకిల్‌తో కొంతమంది గుమికూడి కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే లోపు పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు నలుగురిని పట్టుకున్నారు వీరిలో ఇద్దరిని తమిళనాడు వాసులుగాను మరో ఇద్దరిని నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తించారు. కారులో లోడ్ చేసిన ఎర్రచందనం తో పాటు సమీపంలో దాచి ఉంచిన వాటితో సహా 192 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 50 లక్షలు గా అంచనా చేశారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించగా డీఎస్పీలు శ్రీనివాస రెడ్డి, షరీఫ్ లు విచారించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి



**కెవిబి పురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమాలు, ఎన్ని కల్లో మేనిఫెస్టోలో తెలిపిన ప్రకారం ఒక సంవత్సరంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు పథకాలు అమలు పరిచారని సుపరిపాలన కార్యక్రమమని జిల్లా నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు కనపర్తి గోపీనాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని మేజర్ పంచాయతీలోని కలతురు దళితవాడలో సోమవారం ఉదయం సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కె గోపీనాథ్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పార్టీ కమిటీ అధ్యక్షులతో కార్యకర్తలతో కలిసి తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపినాథ్ రెడ్డి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల అమలు తీరు కరపత్రాలను కుటుంబ యజమానులకు అందించారు. ఆయన మాట్లాడుతూ గుంతల లేని రోడ్లు గుంతల రహిత రోడ్లు లక్ష్యంగా, ఎనిమిది వందల అరవై ఆరు కోట్లు వ్యయంతో జాతీయ రహదారులను విస్తరణ చేపట్టడం మైనారిటీ మహిళలపై వేధింపులు దాడులు తగ్గించడం వంటి టీడీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు 2040 విజన్ తెలుగుదేశం పార్టీ మన ముఖ్యమంత్రి నాయుడు లక్షమని మనమందరం దానికి అంకితభావంతో పనిచేసి తెలుగుదేశం పార్టీని విజయవంతంగా నడపాలని తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**-ఎమ్మెల్యే ఆదిమూలం**



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో బాధిత కుటుంబాలను అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మంగళవారం పిచ్చాటూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని పిచ్చాటూరు కు చెందిన మహేంద్రన్‌కు రూ.5,88,931లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహేంద్ర సతీమణి కిడ్నీ సమస్య రావడంతో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసుకొని విఫలం కావడంతో మరణించారన్నారు. భార్యను బతికించుకోవాలన్న తపనతో మహేంద్రన్ లక్షలు అప్పులు చేసి చికిత్స చేసినా ఫలితం లేకుండా పోయిందని ఎమ్మెల్యే వివరించారు.ఈ క్రమంలో మహేంద్రన్ అతని భార్య కోసం చేసిన వైద్య ఖర్చుల వివరాలను ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేయగా వెంటనే స్పందించి రూ.5.89 లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. తన విన్నపం మేరకు మహేంద్రన్ కుటుంబానికి రూ5.89 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇళంగోవన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పద్దు రాజు, వాసు రెడ్డి, రవి రెడ్డి, వెంకటరత్నం, సుమాంజలి, రాజేశ్వరి, డిల్లీ బాబు, రాజేంద్రన్, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర గురుకులంలో విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న ఏడుగురు విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్రీయ బాల కిషోర్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల పాఠశాలలో విద్యార్థులకు వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఏడుగురు విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించారు.ఈ క్రమంలో తిరుపతి డాక్టర్లు ప్రత్యూష,ప్రసాద్, గుణశేఖర్ తదితరుల బృందం తన సొంత నిధులను వెచ్చించి విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను అందించినట్టు ఈ సందర్భంగా దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పిఎస్సి ఎంపిహెచ్ఈ ఓ సుబ్రహ్మణ్యం,ఎంఈఓ టు ఉష,టీచరు దీప సద్గుణం, మీరమ్మ, బుజ్జమ్మ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఇంటికి విచ్చేసిన రాధా మనోహర్ దాస్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రముఖ ప్రవచనకర్త రాధా మనోహర్ దాస్ గురువు మంగళవారం బీవీ రెడ్డి కాలనీలోని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గృహానికి విచ్చేశారు. ఎమ్మెల్యే గృహంలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రాధా మనోహర్ దాస్ గురువుని శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. గురువు ఎమ్మెల్యేకి శ్రీ భగవద్గీత పుస్తకాన్ని బహూకరించారు.

## రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**తడ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పున్నమి రెస్టారెంట్ నందు బుధవారం మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో అంశంపై సమావేశం నిర్వహించనున్నట్లు తడ మండల కన్వీనర్ మరియు సర్పంచ్ కెలవి ఆర్ముగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, వైయస్సార్సీపీ అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు, వైఎస్సార్సీపీ సోషల్ మీడియా సైనికులు తప్పనిసరిగా హాజరు కావాలని అందరినీ ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తడ మండల కన్వీనర్ కెలవి ఆర్ముగం తెలిపారు.

## మామ మృతికి కారకురాలైన కోడలికి రిమాండ్



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మామ పై దాడి చేసి అతని మృతికి కారకురాలైన కోడలిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు...చౌడేపల్లి మండలం ఎ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లికి చెందిన చిన్న రెడ్డప్పను అతని సొంత కుమారుడు మనోహర్ రెడ్డి మార్చి 30న దాడి చేసి గాయపరిచాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్చి 31న మనోహర్ రెడ్డి అతని భార్య సరస్వతమ్మలపై కేసు నమోదు చేశారు. అయితే చికిత్స పొందుతున్న చిన్నపరెడ్డి ఏప్రిల్ 9న డిశ్చార్జ్ అయ్యి గ్రామానికి చేరుకున్నాడు. కుమారుడు కోడలు తనను కొట్టారన్న మనస్తాపంతో ఏప్రిల్ 21న మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఉన్న మృతుడి కుమారుడు మనోహర్ రెడ్డిని ఇప్పటికే రిమాండ్ కు తరలించారు. ఈ నెల 15న కోడలు సరస్వతమ్మను అరెస్ట్ చేసి పుంగనూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## నేదురుమల్లి బాలకృష్ణారెడ్డికి ఘనంగా జ్యోతి డే



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు పద్మశ్రీ దివంగత నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి 90వ జ్యోతి డే మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేదురు మల్లి కళాక్షేత్రంలో పార్క్ లో ఉన్న దివంగత విద్యా ప్రదాత, పద్మశ్రీ బాల కృష్ణ రెడ్డి తనయుడు నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, కొడవలూరు దామోదర్ రెడ్డి లు, బాలకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్థలకు బీజం వేసిన రోజును జ్యోతి డే గా ప్రతి సంవత్సరం జులై 15 తేదీన జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు. విద్యాసంస్థలు దినదిన అభివృద్ధి చెందడానికి, నాణ్యమైన విద్య అందించడంలో కళశాల కరెస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు పిడుగు ప్రవీణ్, ప్రభు చరణ్, భోదన , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మోహన్ రాజ్ సేవలు భేష్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌కు డాక్టరేట్‌ను కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు నగరం, శివాజీనగర్ ఇంటర్నేషనల్ హెూటల్ నందు భారత్ వర్చువల్ యూనివర్సిటీ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారి ద్వారా ఉత్తమ సోషల్ సర్వీస్, పొలిటికల్ సర్వీస్ గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు రూరల్ మండలం ఆనగల్లు, నల్లవెంకటయ్యగారిపల్లికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవి, కరుణాకర్, సురేష్, పద్మనాభం, ఉదయ్‌కుమార్, చిన్నబ్బ పాల్గొన్నారు.




# పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించండి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్‌లో పీఎం సూర్యఘర్ పథకంపై పార్టీ క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, బ్యాంకు ప్రతినిధులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంప్రదాయేతర విద్యుత్ వనరుల లభ్యత కష్టమవుతుందని ప్రజలంతా సోలార్ విద్యుత్ వినియోగా నికి మారాలన్నారు. తద్వారా విద్యుత్ ఛార్జీల భారం తగ్గించుకోవడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. విజన్‌ఏ 2047లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటోందన్నారు. సొంత ఇళ్లు కలిగిన వారికి సోలార్ విద్యుత్ ఎంతో లాభదాయకమన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీతో పాటు.. బ్యాంకు నుంచి రుణ సదుపాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో వార్డుల్లో సంబంధిత ఇన్చార్జిలు, కన్వీనర్లు ఎక్కువ సోలార్ యూనిట్లను బిగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తే తగిన ప్రోత్సాహకాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా సోలార్ యూనిట్ల ఏర్పాటు, రుణ సదుపాయాలపై సంబంధిత ప్రతినిధులతో అవగాహన కల్పించారు. సంబంధిత కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.





## క్లినికల్ కేస్ స్టడీలతో వైద్య నైపుణ్యం అభివృద్ధి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అపోలో వైద్య విజ్ఞాన పరిశోధన సంస్థలో మంగళవారం క్లినికల్ మీటింగ్ నిర్వహించారు. లెక్చర్ హాల్-2లో జరిగిన ఈ సెషన్‌లో ఫ్యాకల్టీ సభ్యులు, హౌస్ సర్జన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు ముఖ్యమైన క్లినికల్ కేసులపై లోతైన చర్చ జరిగింది. క్లినికల్ కేస్ స్టడీలు, చికిత్సా విధానాలపై విశ్లేషణాత్మక చర్చ నిర్వహించారు. ప్రాక్టికల్ అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి సెషన్లు ఉపయోగపడతాయని అధ్యాపకులు పేర్కొన్నారు. పీజీ విద్యార్థులు డాక్టర్ డి. సమ్యుక్త, డాక్టర్ సాహితీ, డాక్టర్ టి.శైలజ., డాక్టర్ పూజితరంగాలు క్లినికల్ కేసులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు నిర్వహించారు. వాటిపై ఫిజియాలజీ విభాగం హెడ్ డాక్టర్ రమ్యా.ఆర్, గైనకాలజీ విభాగం హెడ్ డాక్టర్ బి. మంజులత, ప్రొఫెసర్ డాక్టర్ టి.శేషసాయి, జనరల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. శ్రీధర్, క్లినికల్ మీటింగ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వి. రాజేష్ కుమార్ ముఖ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులు అనుభవజ్ఞానం పెంచుకొని, వైద్య రంగంలో సమగ్రతను సాధించేందుకు దోహదపడుతుందని వీరు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వాస్తవిక ఉదాహరణలతో కూడిన చర్చలు భావితర వైద్యుల నైపుణ్యాభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నాయని ఫ్యాకల్టీ సభ్యులు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్తపేట ఫిషర్ మెన్ కాలనీ పరిధి లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులను మాజీ ఎంపిటిసి కృష్ణన్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలోని సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ సమావేశానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ పిలుపు మేరకు గత కొద్ది రోజులకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గ కేంద్రంలోని ఫిషర్ మెన్ కాలనీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్న ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో డోజర్ వాహనాన్ని ఉపయోగించి పారిశుద్ధ్య పనులను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యూనిట్ ఇన్చార్జీలు మణి, నభి, కో ఇంచార్జి వేలు, టిడిపి నాయకులు ఆర్ముగం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాఠశాల అభివృద్ధి పై చర్చించారు. పాఠశాల సమస్యలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

## చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలి




**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవడం వలన చదువుల్లో రాణించడంతోపాటు సమాజంలో గౌరవ,మర్యాదలు పొందేందుకు వీలుంటుందని గూడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ కిషోర్‌బాబు విద్యార్థులకు సూచించారు .మంగళవారం గూడూరు పట్టణ సమీపంలోని లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండి ఎక్కువ శాతం సెల్‌ఫోన్లకు అలవాటు పడి ఎంతో నష్టపోతున్నారన్న సంగతిని గ్రహించాలన్నారు. 40 ఏళ్లుగా పాఠశాలలో ఉత్తమ విద్యను విద్యార్థులకు అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. అనంతరం సిబిఎస్సి విభాగంలో ఎస్పీఎల్ చక్రేష్ కుమార్ యాదవ్, హౌస్ కెప్టన్స్ డార్జిలింగ్ రైడర్స్ ఎంవి ఎస్కే కార్తికేయ, మైటీ వారియర్స్ డీ.ధార్వి , పవర్ రాకర్స్ ఎన్ దామోదర్, స్టేట్ బోర్డ్ విభాగంలో ఎస్పిఎల్ ఇ.యేనోశ్,హౌస్ కెప్టన్స్ డార్జిలింగ్ రైడర్స్ సిహెచ్ చైతన్య దీపక్,మైటీ వారియర్ ఎం హన్సిక, పవర్ రాకర్స్ ఓ గురు బాలాజీలను సీఐ కిషోర్ బాబు బ్యాడ్జీలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బస్సా రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుధేష్ణ, దయాకర్, మాస్టర్ సురేష్ వైస్ ప్రిన్సిపల్ నంద, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పి4 విధానం పై గ్రామ సభ



**తడ, మేజర్‌న్యూస్:** తడ కండ్రిక సచివాలయం నందు పి4 విధానంపై మంగళవారం ఎంపీడీవో శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగినది. ఈ గ్రామ సభ నందు గతంలో సర్వే చేసినప్పుడు గుర్తించిన కుటుంబాలనుండి 20% కుటుంబాలను పేదరిక కుటుంబాలుగా గుర్తించారని, ఈ పేదరిక కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పిలవడం జరుగుతుందని ఈ గ్రామ సభలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులు సహాయం చేసి వారిని పేదరికం నుండి విముక్తిని కలిగేటట్లు సహాయం అందించగలగాలని సహాయం అందించే వారిని మార్గదర్శకులు అంటారని ఎంపీడీవో శేఖర్ నాయక్ అన్నారు. ఈ గ్రామ సభ నందు కొంతమంది ధనవంతులు పేదవారిగాను మరియు పేదవారు ధనవంతులు వారుగాను లిస్టు లో పొరపాటుగా ఏమైనా జరిగి ఉంటే అలాంటి వారిని ఈ గ్రామ సభలో గుర్తించి వారిని లిస్టులో చేర్చడం గానీ తొలగించడం గాని జరుగుతుందని అన్నారు. మంగళవారం జరిగిన తడ కండ్రిక గ్రామసభయందు నిప్పో కంపెనీకి సంబంధించిన రమేష్ పేదరికంలో ఉన్న 50 కుటుంబాలకు సహాయం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అందులకు ప్రభుత్వం తరఫున ఆయనకు ఎంపీడీవో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ కండ్రిగ సర్పంచ్ తుమ్మా శశి కుమార్, కొలివి రఘు రెడ్డి, సచివాలయం సెక్రటరీ కళా గాబ్రెల్, ఎంపీటీసీ, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలలో వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో జులై 16వ తేదీ సాలకట్ల ఆణివారఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగా, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆన వాయితీగా వస్తోం. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉపదేవాలయాలు, ఆలయ ప్రాంగ ణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంత ప్రోక్షణం చేశారు. తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పినవస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ప్రారంభించారు. అష్టదళ పాద పద్మా రాధన సేవను టీటీడీ రద్దు చేసిం. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఈఓ శ్యామల రావు, అదనపు వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కూరపాటి శంకర్ రెడ్డి

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్గా నియమితులైన శంకర్‌రెడ్డి అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పార్టీ బలోపేతం, అభివృద్ధి పనులు సంబంధించిన పలు అంశాలను చర్చించినట్లు తెలిసింది. ప్రధానంగా అధ్వానంగా మారిన టీపీ కోట-వెంకటరాజుల కండ్రిగ రోడ్డు,టీపీ పాలెం-పాండూరు, సత్యవేడు టు కదూరు మార్గాల్లో కొత్తగా రోడ్లు వేయడానికి అవసరమైన నిధులు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి వినతి అందించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీలను శంకర్ రెడ్డి కలిసి నిధులు మంజూరుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు సమాచారం.





# ముగిసిన బ్రిడ్జి కోర్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలోని పీజీ కోర్సులలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు గత వారం రోజులుగా నిర్వహించిన బ్రిడ్జి కోర్సు మంగళవారం ముగిసింది. చెలికాని అన్నారావు భవన్‌లో జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ హాజరై మాట్లాడారు. సంస్కృతంలోని 14 శాస్త్రీయ అంశాలపై విద్యార్థులకు వారం రోజుల పాటు పరిచయాత్మక బోధన ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులు వర్సిటీలోని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత స్థాయి చేరుకుని వర్సిటీకి పేరుప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. అనంతరం బ్రిడ్జికోర్సుకు హాజరైన విద్యార్థులకు ప్రమాణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాకరణ విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ పంకజ్ కుమార్ వ్యాస్, డాక్టర్ యశస్వీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూ భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు అనే అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌత్ కొరియా యాగ్నం వర్సిటీ ప్రొఫెసర్ వాసు దేవరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఉన్నత విద్య తర్వాత ఉపాధి అవకాశాలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థ ద్వారా ప్రతిభగల విద్యార్థులకు దేశ, విదేశాలలు సుర్ణావకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు అకడమిక్ విద్యతో పాటు నెట్, గేట్, స్లెట్ వంటి పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు. వర్సిటీని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత స్థాయి చేరేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాలిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ దేవప్రసాద్ రాజు, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# అలిపిరి పాదాల మండపంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలిపిరి పాదాల మండపం, ఆండాల్ (గోదాదేవి) సన్నిధి, పెరియాళ్వార్ సన్నిధి, లక్ష్మీ నారాయణ స్వామి సన్నిధిలలో మూల విరాట్టులకు వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, కర్పూరం, గంధం పొడి, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అటు తర్వాత స్వామి, అమ్మవార్లకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్య కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అంతకుముందు ఆలయం మొదలుకుని గర్భాలయం వరకు, ఉప ఆలయాలు, ఆలయాల ప్రాంగణాలు, గోడలు, పైకప్పు, పూజా సామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ చేపట్టడం ఆనవాయితీ వస్తోంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ వి.ఆర్.శాంతి. ఏఈఓ ఏ.భాస్కర్ నారాయణ్‌చౌదరి, సిబ్బది, అర్చకులు పాల్గొన్నారు.






విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు సమ్మె

**గూడూరు, మేజర్‌న్యూస్:**
ఇంజనీరింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) నాయకులు పేర్కొన్నారు. మంగళవారానికి మూడవ రోజుకు చేరుకున్న ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె తమ డిమాండ్లు పరిష్కారం కోసం సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి.భాస్కర్, వై. సుబ్రహ్మణ్యం,కే.పోలయ్య, ఎస్.కె నయీమ్, ఎస్.కామేశ్వరరావు, సి.హెచ్.సుబ్బారావు, ఎం. రమణయ్య, మున్సిపల్ సంఘం గూడూరు పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జోగి. శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టియు ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

**16వ తేదీ నుండి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు:** కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోతున్నా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రాష్ట్ర,జిల్లా కమిటీల ఇచ్చిన పిలుపు మేరకు 16వ తేదీ నుండి సమ్మెలోనికి వెళ్లనున్నట్లు గూడూరు మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసు అందజేశారు.

## జాతీయ బిసి మహాసభకు బిసిలు తరలిరండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యం లో ఈనెల 17వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో నిర్వహించబోయే జాతీయ బీసీ మహా సభకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లు తరలిరావాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి శ్యామ్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ లిబీసీ లకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ల లో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,విద్యా ఉద్యోగాలలో మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణన లో కులగణన చేపట్టి బీసీ జనాభా తేల్చాలని కోరారు. మహాసభకు రాష్ట్ర, జాతీయ బిసి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బిసి నాయకులు విచ్చేసి జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## ఊనుగుంటపాలెం సొసైటీ చైర్మన్గా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి



**కోట మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ వైస్ ప్రెసిడెంట్ కోట మండలం ఉనుగుంటపాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్స్ గా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. గతంలో పలుమార్లు ఊనుగుంటపాలెం సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై ఉన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీలో కుప్పం నుండి ముగ్గురికి చోటు



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవుల గోపి ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తల సమావేశంను నిర్వహించారు.ఈ సమావేషానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శివశంకర్ ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పార్టీ సంస్థాగతంగా బలపడడం కోసం తీసుకోవాల్సినటువంటి నిర్ణయాలపై వారు చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో కుప్పం నుండి జిల్లా కమిటీకి ముగ్గురికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నలగంపల్లికి చెందిన జయప్రకాష్, ఆవులను చెన్నకేశవ, నడింపల్లి తిమ్మప్పలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామక పత్రాలును అందజేశారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల అధ్యక్షులు మునుస్వామి, నంజప్ప సుబ్రహ్మణ్యం మరియు మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు నిజాం, రామకుప్పం మండల సీనియర్ నాయకులు రోహినప్ప ఆర్ వెంకటేశు ఓబీసీ చైర్మన్ నాగరాజు, ఆచారి సీనియర్ నాయకులు సుందర్ మూర్తి, ఇర్ఫాన్ ఎస్సీ సెల్ నాగరాజు వివిధ విభాగాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## యావత ఆర్థికంగా స్వతంత్రులుగా మారడానికి సహాయపడే ఒక గొప్ప కార్యక్రమం

**కుప్పం,మేజర్ న్యూస్:** యువత ఆర్థికంగా స్వతంత్రులుగా మారడానికి సహాయపడే ఒక గొప్ప కార్యక్రమమే ఎంటర్ ప్రైనర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అని రాజకుమార్ అన్నారు. ఈ కార్యక్రమాల వలన యువతలో నైపుణ్యాలను పెంచడం, వ్యాపార ప్రణాళికను రూపొందించడం, మార్కెటింగ్ చేయడం, ఆర్థిక నిర్వహణ వంటి వాటిలో సహాయపడతాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు కడ కార్యాలయంలో ఎంటర్ ప్రైనర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను మంగళవారం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కడ పొలిటికల్ చైర్మన్, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, కుప్పం మున్సిపల్ టిడిపి అధ్యక్షులు ఎస్ రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.యువతలో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారి సొంత వ్యాపారాలను ప్రారంభించడానికి మరియు ఆర్థికంగా స్వతంత్రులుగా మారడానికి సహాయపడే ఒక గొప్ప కార్యక్రమమే ఎంటర్ ప్రైనర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అని రాజ్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు,కడ అడ్వైజరి సభ్యులు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**తిరుపతి జిల్లా డ్రగ్స్ అధికారిణి రీతు**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తిరపతి జిల్లా డ్రగ్ అధికారిని రీతు హెచ్చరించ్చారు. పుత్తూరులోని ఎంబి రోడ్ లోని అల్ట్రాకేర్ మెడికల్ షాపు లో మంగళవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తునిచ్చే మాత్రలు అమ్మినా, కాలం చెల్లిన మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు సలహా మేరకు మందులు తీసుకోవాలని కొనుగోలుదారులకు సూచించ్చారు. మందులు కొనుగోలు చేసిన వారికి తప్పకుండా బిల్లులు ఇవ్వాలి. షాప్ యజమాని కనీస కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి. క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

**కోట మేజర్‌న్యూస్:** బదిలీపై వెళ్తున్న తిన్నెలపూడి సచివాలయం సిబ్బందిని తిన్నెలపూడి టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. తిన్నెలపూడి సచివాలయంలొ విధులు నిర్వహిస్తున్న 6 మంది సచివాలయ సిబ్బంది బదిలీ పై పలు గ్రామ సచివాలయ ప్రాంతాలకు వెళ్ళనున్నారు. ఈ క్రమంలో మంగళవారం తిన్నెలపూడి సచివాలయం నందు వారిని ఘనంగా సన్మానించారు. తిన్నెలపూడి సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ – ఎం.శ్రీకాంత్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ – పి.ప్రశాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ – టి.సుధీర్, సబ్ ఏఎన్ఎం – డి.శ్రీలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ – ఎస్ కే సనా, మహిళా పోలీస్ – టీ.కామాక్షమ్మ తదితరులను ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించిన సిబ్బందికి తిన్నెలపూడి మాజీ సర్పంచ్ పురిని శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ కట్టా జనార్ధన్, తిన్నెలపూడి పంచాయతీ సెక్రెటరీ రియాజుద్దీన్, మరియు గండవరం సుష్మారెడ్డి, కర్లపూడి పెంచలయ్య, వెంకన్నపాలెం



పంచాయతీ కార్యదర్శి సుమలత, కోట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి అల్లా బక్షు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం పంచాయతీ సెక్రెటరీ సుమలత, కోట పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, పంచాయతీ సెక్రెటరీ అల్లా బక్షు, అంగనవాడి వర్కర్లు సుజాత, ముత్యాలమ్మ, మాధవి, శశి, ఆశ వర్కర్లు కోటేశ్వరమ్మ, రవణమ్మ, కుమారి మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**
కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వక అధికారి రవికుమార్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. కార్వేటి నగరం మండలం, కత్తెరపల్లి గ్రామ పంచాయతీలో డోర్ టు డోర్ చెత్త సేకరణ పారిశుధ్య నిర్వహణ పై గ్రామంలో సమీక్ష నిర్వహించారు. పంచాయతీని ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పి.డి.ఓ బి. వి మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి జయప్రకాశ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా ఉత్తర్వులు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి ఎమ్మెల్యే “గాలి భాను ప్రకాష్ సహకారంతో లినగరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి ఎస్) అధ్యక్షునిగా కె .బాలాజీ , ఎచబోర్డు డైరెక్టర్లుగా వి.జవహర్ లాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు లనులి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.

## రెవెన్యూ అధికారుల సంతకాలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం రెవెన్యూ అధికారుల సంతకాలు ఫోర్ జీరో చేసి గ్రామ కంఠం ధ్రువపత్రాలు కొందరు మంజూరు చేసినట్లు తాసిల్దార్ నాగరాజు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని టి కేయంపేట చెందిన కుమార్ స్వామి తన ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రెవిన్యూ అధికారులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందాల్సి ఉండగా కొందరు వీటిని నకిలీ సంతకాలు పెట్టి మంజూరు చేసినట్లు రెవిన్యూ అధికారులు గుర్తించారు. దీనిపై సీఐ హనుమంతప్పకు ఫిర్యాదు చేసి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్వేటినగరం కొందరు దళారులు డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ అవసరమైన గ్రామ కంఠం ధ్రువ పత్రాలు నకిలీ సంతకాలు శీలు తయారుచేసి ఇస్తున్నట్లు సమాచారం దీనిపై సమగ్ర దర్యాప్తు చేపడితే గ్రామ కంఠం నకిలీ ధ్రువపత్రాలు భాగవతం బయటపడుతుందని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

## బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం

# ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి

- ఈనెల 28న మదనపల్లిలో దక్షిణాది రాష్ట్రాల ఇండియా కూటమి నాయకులతో జైల్ భరో నిర్వహిస్తాం..
- భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు గణపతి పిలుపు



**కుప్పం, మేజర్ న్యూస్:** తథగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణకు దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. కుల వివక్షతో బౌద్ధులను అవమానించి - దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి , బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ పై ప్రభుత్వం చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర నాయకులు, అధ్యక్షులు గణపతి డిమాండ్ చేశారు. కుప్పం పట్టణంలో సుజ్ఞానానంద మీటింగ్ హాలులో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి యం బాలకృష్ణ అధ్యక్షతన పలు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశంను మంగళవారం నిర్వహించడం జరిగింది. భారతీయ అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు ఈనెల 28వ తేదీన మదనపల్లి పట్టణంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమా వలవన్ తో పాటు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని ఇండియా కూటమి మంత్రులు, ఎంపీలు హాజరవుతున్నారని కావున జిల్లాలోని ప్రజాస్వామిక వాదులు , బహుజన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతు హక్కుల పోరాట సమితి ఓబుల రాజు, దళిత నాయకులు దేవరాజు మాదిగ, దళిత నాయకులు బాలచంద్రబాబు,రాష్ట్ర , ఆల్ ఇండియా బంజారాసేవాసంగ్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ , సిపిఎం సీనియర్ నాయకులు శివశంకర్,పలమనేరు బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాసులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కంద స్వామి, ఆర్ పీ ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనకు చిరునామా టిడిపి ప్రభుత్వం

**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సుపరిపాలన అందించడం కేవలం టిడిపి ప్రభుత్వానికే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన కుప్పం పట్టణ పరిధిలోని 3వ వార్డు జల్లప్పకోటాలు ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికి వెళుతూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వం సంవత్సర కాలంగా అందిస్తున్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం తరపున రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి, ప్రజలకు అందుతున్న సంక్షేమం గురించి సవివరంగా తెలియజేశారు. ప్రధానంగా స్వర్ణ కుప్పం సాధనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజలందరి సహకారంతో ప్రణాళికా బద్ధంగా స్వర్ణకుప్పం సాధనకు కృషి చేస్తామన్నారు. కడ సలహా కమిటీ సభ్యులు సతీష్, 11 క్లస్టర్ ఇంచార్జి కన్నన్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు వెంకటరమణబాబు, రాజారామ్, నాయకులు బిఎం కె.రవిచంద్రబాబు, సోము, కదిరప్ప, బాలాజీ, మల్లి పాల్గొన్నారు.

# నూతన ఎస్సై శ్రీకాంత్‌ను కలిసిన తెదేపా నాయకులు



**ఓజిలి, మేజర్ న్యూస్:** నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుర్రా శ్రీకాంత్ ను మంగళవారం ఓజిలి పోలీస్ స్టేషన్లో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఓజిలి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, మైలం జయ చంద్రారెడ్డి, కోటేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, ముమ్మడి సుధాకర్ , ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు, నాగయ్య,ఖాదరవల్లి, ఎస్సై కుర్రా శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలకు కొండంతా అండగా నిలిచి ప్రజలకు సేవ చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉన్నత పదవులను పొందాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడుటకు మావంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## మోడ్రన్ పెంటాతలన్ రాష్ట్ర పోటీలలో

# మెడల్ సాధించిన పవన్ కళ్యాణ్



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా నరసరావుపేటలోని కోడెల శివప్రసాద్ స్టేడియంలో ఈనెల 13 14 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటా తలాన్ ఛాంపియన్షిప్ పోటీలలో తిరుపతికి చెందిన క్రీడాకారుడు జి పవన్ కళ్యాణ్ అండర్ 19 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఇతనితో పాటు రాష్ట్ర స్థాయి పోటీలలో అండర్ 19 మెన్స్ విభాగంలో పునీత్ కు బ్రాంజ్ మెడల్, అండర్ 15 విభాగంలో మోహిత్ కు సిల్వర్ మెడల్ సాధించినట్లు ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మోనికా తెలిపారు. రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన వీరంతా బీహార్లో వచ్చే నెలలో జరగబోయే జాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ మోటివేటర్ కోటపాటి హరిబాబు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

# చిన్న దుకాణాలపై కఠిన నిబంధనలు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, యువత ను పొగాకు వల్ల వచ్చే ముప్పు నుంచి రక్షించేందుకు చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్న ప్రభుత్వం, చిన్న దుకాణాల యజమానులకు కీలక సూచనలు జారీ చేసిన పూతలపట్టు సీఐ కృష్ణమోహన్. ఈ సందర్భంగా ఎస్వి సెట్ సమీపంలో పలు షాపులు తనిఖీ చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల చుట్టూ 100 మీటర్ల పరిధిలో, బస్టాండ్‌లు, హాస్పిటల్‌ల వద్ద సిగరెట్లు, బీడీలు, గుట్కా, హాన్స్ లాంటి పొగాకు ఉత్పత్తుల విక్రయంపై నిషేధం విధించారు అని తెలిపారు. చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని పూతలపట్టు సీఐ ఈ సందర్భంగా తెలిపారు.







# ఎన్నికలపై బిఎల్ఓలకు అవగాహన సదస్సు

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న సమావేశ మందిరంలో మంగళవారం ఎన్నికల నిర్వహణపై మండలంలోని 41 మంది బి ఎల్ ఓ లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శైలకుమారి,సూళ్లూరుపేట నియోజకవర్గం ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ అర్చన వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బి ఎల్ వో లకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగించేందుకు మాస్టర్ ట్రైనర్ ఆర్,ఎన్,క్రిష్టి బిఎల్ వో లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైలర్ 6,7,8, ఫారంమ్ గురించి విఎల్‌వోలకు అవగాహన కలిగించారు. అనంతరం ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు బి ఎల్ వో లకు ఎలక్షన్ ట్రైనింగ్ పై ఆన్లైన్ లో పరీక్షలను నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో ఉపయోగపడు చట్టాల గురించి పై కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని 41 మంది బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు

# కౌన్సిలింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025-28 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ జిల్లా సమన్వయకర్త టి పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుతన్న ఆసక్తిగల విద్యార్థులు గురువారం ఉదయం 10గంటలకు చిత్తూరులోని ఏపీఎస్ఈబ్ల్యూఐ సొసైటీ (పుత్తూరు రోడ్డులోని ఎంప్లాయిమెంట్ ఆఫీసు దగ్గర) కార్యాలయంలో జరగనున్న కౌన్సిలింగ్ కు హాజరు కావాలని సూచించారు.

## కేకేసి కళాశాల గుర్తింపును రద్దు చేయండి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీ విశ్వవిద్యాలయం పరిధిలో నడుస్తున్న కేకేసీ విద్యా సంస్థ గుర్తింపును రద్దు చేయాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళ వారం బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ తో కలిసి వీసీ అప్పారావును, రిజిస్ట్రార్ భూపతినాయుడును కలసి వినతి ప్రతం సమర్పించారు. వారు మాట్లాడుతూ కేకేసి విద్యాసంస్థ యాజమాన్యం ప్రభుత్వాన్ని మోసం చేస్తూ అనధికారికంగా ఒకే భవనంలో ఎంబీఏ, ఎంసీఏ, లా కోర్సులు నడుపుతోందన్నారు. అలాగే అదే బిల్డింగ్ లో ఎన్టీఆర్ యూనివర్సిటీకి సంబంధించినటువంటి కోర్సులు అనధికారకంగా నడుపుతూ విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో వీసీ స్వయంగా కళాశాలను తనిఖీ చేసిన సందర్భంలో ఆ కళాశాల అవినీతి బయటపడిందన్నారు. విద్యార్థులకు సరైన సౌకర్యాలు, ల్యాబ్లు, అర్హత గల బోధన సిబ్బంది లేకుండా, విద్యా ప్రమాణాలను తుంగలో తొక్కి వ్యాపార కేంద్రంగా మార్చిన కేకేసీ విద్యాసంస్థ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టూడెంట్స్ జేఏసీ తిరుపతి నగర అధ్యక్షులు వెంకటేష్, ఎస్వీయూ అధ్యక్షులు ఉపేంద్ర, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా కాకిమాను మునిరాజ



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం బైపాస్ రోడ్డులోని ఢిల్లీ హెూటల్ లోమండల ఇంచార్జ్ టిడి వరప్రసాద్ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికిముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకట ముని,మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ని ఎన్నుకునేందుకుసమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రియాశీలకసభ్యులందరూఏకగ్రీవంగా కాకి మానుమునిరాజ నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడిగాఎన్నికైనకాకి మాను ముని రాజ మాట్లాడుతూమండల పరిధిలో బిజెపి పార్టీని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకుకేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలనుప్రజల దృష్టికి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులుమరియు చంద్రగిరి మండలంలోని క్రియాశీలక సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మునిగిరెడ్డి,సునీల్ యాదవ్,సంగీతం దొరస్వామి,టి ఏ ప్రసాద్, ఇందు శేఖర్,గురువయ్య, లక్ష్మయ్య,లక్ష్మమ్మ ,కె. రాణి,ప్రశాంతి,చంద్రకళ, దొరస్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో గ్రామాలు అభివృద్ధి



**ఏర్పేడు మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు ఏర్పేడు మండలం నచ్చానేరి. దుగ్గిపేరి గ్రామలులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ పరిపాలనలో ఒక సంవత్సరం కాలంలో చేసిన అభివృద్ధి గురించి గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు , రెడ్డివారి గురవారెడ్డి, పున్నారావు, మోహన్‌నాయుడు, శివశంకర్ రెడ్డి , బాబునాయుడు, రవి నాయుడు, సూరినాయుడు, ఎక్స్ ఎంపీపీ మురగయ్య,గుణయాదవ్ , రాచేతి సుబ్రహ్మణ్యం, మహేష్ రెడ్డి క్లస్టర్ మునెయ్య. యూనిట్ )పార్థసారధి, హరి, రాఘవేంద్ర, సుబ్రహ్మణ్యంరెడ్డి, జి సుబ్రహ్మణ్యం , బి ముని రెడ్డి, కె రామచంద్ర రెడ్డి, టి గురవయ్య, జయచంద్ర రెడ్డి, తిరుపాల్ రెడ్డి, సుధా, టి భాస్కర్ రెడ్డి, వెంకటరమణ, చంద్ర, గుణయాదవ్, నాగేశ్వరరావు, కె రమణ, చంద్రశేఖర్ నాయుడు, కె మోహన్ రెడ్డి, నరేంద్ర, మునేంద్ర యాదవ్, బాలకృష్ణ, కృష్ణ వేణి, హంస, ధర్మారెడ్డి ,జి సుబ్బు యాదవ్ ప్రసాద్ నాయుడు, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, నచ్చునేరి. దుగ్గిపేరి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అట్ల కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పునబాక గ్రామానికి చెందిన వై.సి.పి నాయకుల అట్ల కృష్ణయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చేత భారీ ఎత్తున కేక్ కట్ చేపించి శాలువాతో సత్కరించి హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడుని ప్రార్థించారు. నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు సాగి జితేంద్ర, బండి బాలు కన్నలి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు కామరాజ్ నాడార్ - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** కామారాజ్ నాడార్ 123వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఉదయం లీలామహల్ సర్కిల్ లో ఏపి హిందూ నాడార్ వెల్ఫేర్ అసోషియేషన్, ఆంధ్రా, తమిళ సంఘం సంయుక్తంగా కామరాజ్ నాడార్ జయంతి వేడుకలు నిర్వహించాయి. కామరాజ్ నాడార్ చిత్రపటానికి పుష్పాంజిలి ఘటించి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కామరాజ్ నాడార్ అభిమానులకు పంచిపెట్టారు. అలాగే పేదలకు అన్నదానం పంపిణి చేశారు. కామరాజ్ నాడార్ సామాజిక న్యాయం కోసం పాటుపడిన గొప్పనాయకుడని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అర్హులైన వారందిరకి రిజర్వేషన్లు అమలు చేసిన ముఖ్యమంత్రిగా కామరాజ్ నాడార్ నిలిచారని ఆయన చెప్పారు. ప్రజలందరికి విద్యను చేర్చాలన్న లక్ష్యంతో 1957లోనే ఉచిత విద్యతోపాటు మధ్యాహ్న భోజన పథకాన్ని కామరాజ్ నాడార్ ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. పదవి సేవకే తప్ప సొంతానికి కాదని నిరూపించిన ఆదర్శప్రాయుడు కామరాజ్ నాడార్ అని ఆయన చెప్పారు. ప్రస్తుత తరంలో కామరాజ్ నాడార్ లాంటి నాయకులు అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కామరాజ్ నాడార్ గొప్ప రాజనీతిజ్ఞుడని బిజేపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి కొనియాడారు. గత ఎన్నికల్లో నాడర్ సామాజికవర్గం ఎన్డీఏ కూటమికి అండగా నిలిచిందని ఆయన చెప్పారు. నాడార్ ల సమస్యలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన తెలిపారు. కాగా నాడార్ లను ఏపిలో బిసీల్లో చేర్చాలని ఏపి హిందూ నాడార్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ నాడార్ కోరారు. ఉమ్మడి ఏపి మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో నాడార్ లు బిసిలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపి హిందూ నాడార్ వెల్ఫేర్ అసోషియేషన్ నాయకులు రామ్ కుమార్, వీర కిరణ్, డిపి ఆనంద్, ఏకే అరుణ్ కుమార్, కార్పోరేటర్ దూది కుమారి, ఎన్డీఏ నాయకులు రాజా రెడ్డి, వరప్రసాద్, గుండాల గోపినాథ్ రెడ్డి, తిరుత్తణి వేణుగోపాల్, బత్తిన మధుబాబు, ఆళ్వార్ మురళీ, ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచ్చారి, వెంకట్ రాయల్, పగడాలమురళీ, మధులత, శిరీషా తదితరలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు శవరాజకీయాలు మానుకోవాలి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్చార్జి డ్రైవర్ రాయుడు హత్య కేసులో వైయస్సార్ పార్టీ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసులు అలియాస్ రాయుడు మరణాన్ని వైసిపి నాయకులు సామాజిక మాధ్యమాలలో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆపాదించడం సమంజసం కాదని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గేడిపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులు పై చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి డి.ఎస్.పికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. శాసన సభ్యులు సుధీర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి వ్యక్తులు సామాజిక మాధ్యమాలు అకౌంటులను వారి వ్యక్తిగత వివరాలను శ్రీకాళహస్తి డిఎస్పి క ఇవ్వడం జరిగింది. వైఎస్ఆర్ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది. వైసీపీ దుష్టశక్తులను నిలువరించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో శాసనసభ్యులు అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని తనకు ఉన్నటువంటి ప్రజాదరణన్ని ఓర్వలేక వైసీపీ దుష్టశక్తులు సుధీర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచి తద్వారా తన ఖ్యాతిని తగ్గించాలనే నేపముతో ప్రయత్నం చేయడం చాలా బాధాకరమని విజయ్ కుమార్ తెలియజేయడం జరిగింది, వారిపై చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మళ్లీ మళ్లీ పునరావృతం,కాకుండా సమాజంలో ఒక ఆందోళనకరమైనటువంటి వాతావరణం సృష్టించినటువంటి సామాజిక మాధ్యమాలు సైకోలను కఠినంగా శిక్షించాలని కోరడమైనది, రాబోవు రోజులలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే తగిన రీతిలో సమాధానం చెప్తారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, గాదిపాకుల గోపి, వజ్రం కిషోర్, పోలూరు శ్రీనివాసులురెడ్డి, ఆర్ముగం, ప్రతాప్, గోపి యాదవ్, వంకాయల సిద్దులయ్య, కోరా రాకేష్, దొరబాబు, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగాన్ని ఐదేళ్ల వైసీపీ పాలనలో భ్రష్టు పట్టించింది

**- రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం మేజర్ న్యూస్:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గౌనివారి శ్రీనివాసులు మంగళవారం నిర్వహించిన విలేకరులతో సమావేశం లో అన్నారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని రాష్ట్ర ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారని గుర్తు చేశారు. విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖపై వైసీపీ ప్రభుత్వం రూ.1.3 లక్షల కోట్లకుపైగా భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సోలార్ ఎనర్జీ 7 వేల మెగావాట్లు ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్తు కూడా ఉత్పత్తి చేయలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుందని, రాయలసీమ ప్రాంతం గ్రీన్‌ఎనర్జీకి అనువైన ప్రదేశమని తెలిపారు. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.రాయల సీమలో పెట్టుబడులు రావడం కారణంగా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వినియోగించుకోవాలని కోరారు.సబ్‌స్టేషన్ల నిర్మాణం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో లో-ఓల్టేజీ సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. రైతాంగానికి పగటిపూటనే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని,గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి అన్నారు.

## కంటా శ్రీనివాసులు జ్ఞాపకార్థం అన్నదానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పాత బస్టాండ్ కూడలిలో కాపునాడు పెద్దలు కిర్తీ శేషులు కంటా శ్రీనివాసులు జ్ఞాపకార్థం శ్రీకాళహస్తి కాపునాడు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు చేతులు మీదుగా పేదలకు అన్నదాన కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాపునాడు నియోజకవర్గం అధ్యక్షులు గరికపాటి చంద్రశేఖర్ బాబు, వారి మిత్రులు కొట్టే సాయిగారు ముందుండి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, పట్టణ ప్రముఖులు కంటా రమేష్, కంటా అశోక్ వారి మిత్ర బృందం కవిత, కొట్టే అనిల్, పోలస్వామి స్వర్ణమూర్తి, కొండుగారి కృష్ణకుమార్, పత్తి మణి, ప్రసాద్, టీచర్ సుబ్బరామయ్య బొక్కిసం కిరణ్ మణి, గరికపాటి రాధాకృష్ణ వాసా సుధాకర్ పర్వతాల నవనీతయ్య, సుబ్రహ్మణ్యం, గరికపాటి లిఖిత్. ప్రదీప్ పాలమాకుల కుమార్ ఇర్ల చిరంజీవి, పగడాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.